క్లుప్తంగా

అప్రమత్తత అవసరం


మాట్లాడుతున్న వైద్యాధికారి

సైదాపురం: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మండల వైద్యాధికారి జనార్దన్‌రావు అన్నారు. సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

క్యూఆర్ స్కాన్‌తోనే చెల్లింపులు


ఏకొల్లులో మీటర్‌కు జియో ట్యాగింగ్ చేస్తున్న అధికారులు

దొరవారిసత్రం: సచివాలయం పరిధిలో జరిగే ఇంటి పన్నులు తదితర అన్ని చెల్లింపులు ఇక నుంచి క్యూఆర్ స్కాన్ ద్వారా జరుగుతాయని డీఎల్‌పీఓ రవీంద్రబాబు అన్నారు. మంగళవారం ఏకొల్లు, తల్లంపాడు సచివాలయాల పరిధిలోని పలు గ్రామాల్లో డీఎల్‌పీఓ, ట్రాన్స్‌కో సిబ్బంది కలిసి పర్యటించి, వీధి దీపాలకు చెందిన మీటర్లు, తాగునీటి పథకాలకు చెందిన విద్యుత్ మీటర్లను జియో ట్యాగింగ్ చేశారు. అనంతరం సచివాలయాలను సందర్శించి, రికార్డులు తనిఖీ చేశారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు మధు, రామయ్య, ఎల్ఎం బాలు ఉన్నారు.

శుభ్రతకు సహకరించండి


చీపుర పట్టి చెత్త ఊడ్చుతున్న నాయకులు

నాయుడుపేటటౌన్: పట్టణ పరిశుభ్రతకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, జేసీఎస్ అర్బన్ కన్వీనర్ సీహెచ్ కుమార్ కోరారు. పట్టణంలోని ఆంధ్రాబ్యాంక్ వీధి, దర్గా వీధి తదితర ప్రాంతాల్లో పేరు పోయిన చెత్త నిల్వలను మంగళవారం తాత్కాలిక కార్మికులతో కలసి చెత్త నిల్వలను ట్రాక్టర్‌లో వేశారు. వైస్‌చైర్మన్ ట్రాక్టర్ నడుపుతూ పలు చోట్ల చెత్త సేకరణ చేపట్టారు. నాయకులు చీపుర పట్టి శుభ్రం చేశారు. వారు మాట్లాడుతూ సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అధికారులు ఎటువంటి ఇబ్బందులు కలిగించడం లేదన్నారు. గత ప్రభుత్వం కంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే కార్మికుల సంక్షేమం కోసం పాటు పడుతుందన్నారు. కౌన్సిలర్ పీ చంద్రారెడ్డి, నాయకులు ఎం మహేష్, కే సునీల్, ఎస్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి


మాట్లాడుతున్న రాజేష్

చిల్లకూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని సమతా సైనిక్‌దళ్ దక్షిణ భారత అధ్యక్షుడు రేంజర్ల రాజేష్ పిలుపునిచ్చారు. మండలంలోని తిక్కవరం దళితవాడ సమీపంలో జైభీమ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. గాయకుడు బాలకృష్ణ, సర్పంచ్ ఓ సతీష్‌రెడ్డి, తొణుకుమాల సర్పంచ్ త్రివిక్రమ్ భూపతి, సీ రమేష్, పీ వేణుగోపాల్, హరి, ఎస్‌వీ రమణ, జే మస్తానయ్య, ఎస్ రామయ్య, కే శివప్రసాద్, భాస్కర్ పాల్గొన్నారు.

మద్యం పట్టివేత


నిందితుడిని అరెస్టు చూపుతున్న పోలీస్ అధికారులు

దొరవారిసత్రం: అక్రమ మద్యం సీజ్ చేసి, ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ సోమయ్య తెలిపారు. సీఐ కథనం మేరకు.. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మంగళవారం పోలీసుల వాహనాలు తనిఖీ చేపట్టారు. పెళ్లకూరు మండలం రోసనూరురాజుపాళెం గ్రామానికి చెందిన నారాయణరాజు బెల్టుషాపు కోసం దొరవారిసత్రం నుంచి 23 మద్యం సీసాలు తరలిస్తుండగా గుర్తించి, అతడిని అదుపులోకి తీసుకుని, మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సోమయ్య, ఎస్ఐ తిరుమలరావు తెలిపారు.

కోడి పందేలరాయుళ్ల అరెస్టు

కోట: మండలంలోని గూడలి సమీపంలో కోడి పందెం స్థావరంపై మంగళవారం పోలీసులు దాడులు చేశారు. ఈ సందర్భంగా పందెం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, తొమ్మిది కోడి కత్తులు, ఒక కోడి, బైక్, రూ.2 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే నార్త్ గిరిజన కాలనీ సమీపంలో పేకాట స్థావరంపై దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, రూ.3500 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు.

ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

రాపూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని నెల్లూరు జెడ్పీ సీఈఓ చిరంజీవి అన్నారు. రాపూరు మండలం తెగచర్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సచివాలయాల పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తుందన్నారు. అన్ని రకాల వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేసి మందులు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీ దయాకర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ డీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, ఎంపీడీఓ అప్పాజీ, వైఎస్సార్‌సీపీ నాయకులు మధురెడ్డి, పెంచలస్వామి, వైద్యులు సూర్యధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.


రాపూరు: జగనన్న ఆరోగ్యసురక్ష కిట్ అందజేస్తున్న జెడ్పీ సీఈఓ చిరంజీవి

ప్రజారోగ్యమే సీఎం జగనన్న సంకల్పం

వెంకటగిరిరూరల్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం అమలు చేశారని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు. మండలంలోని యాతలూరులో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. జీకే పల్లె పీహెచ్‌సీ, వెంకటగిరి సీహెచ్‌సీ వైద్యులు యాతలూరు గ్రామంలో రోగులకు వైద్య సేవలు అందించారు. 169 మందికి పరీక్షలు చేసి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ వైద్యం, విద్యకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ మేరకు ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలు వరకు పెంచారని తెలిపారు. అనంతరం గ్రామస్తులకు ఆరోగ్యశ్రీ, అయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు భాస్కర్, రెడ్డిప్రసాద్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, వైద్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలి

నాయుడుపేటటౌన్: ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, కమిషనర్ శ్రీనివాసరావు మంగళవారం కోరారు. బుధవారం నుంచి మార్చి నెల 27 తేదీ వరకు నాయుడుపేట మున్సిపాలిటీలోని 13 సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో, శ్రీకాళహస్తి బైపాస్ రోడ్డు వద్ద ఉన్న వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా వైద్యం, విద్య తదితర విషయాలపై సీఎం జగన్ మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే సేవలన్నింటినీ ప్రజల ముంగిటకే తీసుకెళుతున్నారని, ఈ ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రతి వలంటీర్ ఆయా సచివాలయం పరిధిలోని ఏఎస్ఎంలు, కన్వీనర్‌లు, గృహ సారథులతో కలసి ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి ప్రభుత్వపరంగా ఉచిత వైద్యసేవలు అందించడానికి తోడ్పడాలని తెలిపారు.


వెంకటగిరి రూరల్: అయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ విజయలక్ష్మి

సైనికుల్లా పనిచేయాలి


ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను సన్మానిస్తున్న కేఆర్ఆర్ యువత

నాయుడుపేటటౌన్: వైఎస్సార్ సీపీ విజయానికి యువత సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు కే రాజారెడ్డి ఆధ్వర్యంలో కేఆర్ఆర్ యువత ఎమ్మెల్యేకు శాలువలు కప్పి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి యువత సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. అందుకు అనుగుణంగా పనిచేస్తూ వచ్చే ఎన్నికల్లో తిరిగి జగనన్నను సీఎం చేసుకునేందుకు నాయకులందరితో కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ టీ జనార్దన్‌రెడ్డి, నాయకులు రాకీ, ముత్యాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాధాకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

మండలంలోని రామారెడ్డి కండ్రిగ గ్రామానికి చెందిన సీ రాధాకృష్ణారెడ్డి(87) కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మంగళవారం పరామర్శించారు. రాధాకృష్ణారెడ్డి మృతి వార్తను తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ గ్రామానికి వెళ్లి, మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ టీ జనార్దన్ రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, నాయకులు కే రాజారెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, చెంగారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భూపయ్య తదితరులు ఉన్నారు.

కాలిబాటలతో బహుళ ప్రయోజనం

ఓజిలి: వరి పంటలను సాగు చేసే రైతులు పొలాల్లో కాలిబాటలు ఏర్పాటు చేసుకుంటే అదనపు దిగుబడులు పొందవచ్చని వ్యవసాయశాఖ అధికారులు సూచించారు. పొలంలో కాలిబాటలు తీసేందుకు అదనపు పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని చాలా మంది రైతులు వెనకాడడం సరికాదని వారు అన్నారు. నాట్లు వేసే కూలీలు కాలిబాటలు తీసేందుకు ఎకరానికి రూ.1200 నగదు తీసుకుంటున్నారన్నారు. కాలిబాటలు తీయడంతో నాలుగు నుంచి ఆరు బస్తాలు బస్తాల దిగుబడి అదనంగా పొందవచ్చని ఓజిలి ఏఓ రమేష్ తెలిపారు. ఈ సీజన్‌లో ఆలస్యంగా వరినాట్లు వేసే రైతులు తప్పనిసరిగా కాలిబాటలు వేసుకోవాలని సూచించారు. వ్యవసాయశాఖ అధికారులు తమ సిబ్బందితో కాలిబాట వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు ఆయా గ్రామాల్లో వివరిస్తున్నారని చెప్పారు. ప్రతి రెండుమీటర్లకు ఒక అడుగు వెడల్పున, గట్లపక్క నుంచి అడుగు ఖాళీ ఉండేలా బాటలు వేసుకోవాలన్నారు.


వరిలో కాలిబాటలు తీసిన రైతులు

నేదురుమల్లితో కిలివేటి భేటీ

వెంకటగిరిరూరల్: వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మంగళవారం వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే సంజీవయ్య ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు వెంకటగిరి నియోజకవర్గంలోని పలు మండలాల వైఎస్సార్‌సీపీ నేతలు, అధికారులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.


నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

వెంకటగిరిరూరల్: పట్టణంలోని సుదర్శనగర్, పాత శివాలయం వీధిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నేదురుమల్లి కార్యాలయ వర్గాలు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాయి. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చాయి.

సైదాపురం రహదారి అభివృద్ధి

సైదాపురం: మండల కేంద్రమైన సైదాపురం రహదారిని రూ.2కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు ఆర్అండ్‌బీ ఈఈ మురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన సైదాపురం-పొదలకూరు రహదారిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారి దారుణంగా దెబ్బతిందన్నారు. త్వరలో రహదారి పనులను ప్రారంభిస్తామన్నారు. అలాగే సైదాపురం కై వల్యానది నుంచి రాపూరు క్రాస్ రోడ్డు వరకు రూ.2 కోట్ల వ్యయంతో మరింత అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఆయన వెంట డీఈ సురేఖ ఉన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

రాపూరు: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలకు చెందిన పింఛన్‌దారులకు వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేస్తారని ఆ పార్టీ మండల కన్వీనర్ దయాకర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు పింఛన్ల పంపిణీ జరుగుతుందన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

చిల్లకూరు: మండలంలోని గుమ్మళ్లదిబ్బ, తమ్మినపట్నం గ్రామాల్లో కృష్ణపట్నం అదానీ ఫౌండేషన్ ప్రతినిధులు మంగళవారం రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోర్టు సమీపంలో ఉన్నందున భారీ యంత్రాలు ఎక్కువగా వస్తుంటాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల ప్రజలు రోడ్డు దాటే సమయంలో, రోడ్డుపై నడిచి వెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే ద్విచక్రవాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా గ్రూపు సభ్యులు, విద్యార్థులు, యువత సుమారు 130 మంది పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ సీహెచ్ రమేష్‌బాబు, షాహుల్ హమీద్, మురళి, వనజ, గోవిందమ్మ గీతారాణి తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ చేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామస్తులు

దాడి అమానుషం

కోట: రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని కార్యాలయంపై దాడి అమానుషమని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జగదీష్ తెలిపారు. మంగళవారం కోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ, జనసేన పార్టీలు ఓటమి భయంతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నాయన్నారు. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వెంకటేశ్వర్లు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

కోట: చిట్టేడు తాటిచెరువులో గల్లంతైన మనిమేల సుబ్రమణ్యం(57) మృతదేహం మంగళవారం లభ్యమైంది. అగ్నిమాపక సిబ్బంది బోటు సాయంతో చెరువులో గాలిస్తుండగా మృతదేహం బయటపడింది. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతుని కుమారుడు ఉదయకిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు.

కండలేరులో 13.008 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం నాటికి 13.008 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్ కు 5, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

క్రీడాకారుల గుర్తింపునకే ఆడుదాం ఆంధ్ర

చిల్లకూరు: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించడానికే ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహిస్తుందని జెడ్పీటీసీ సభ్యుడు శీనయ్య అన్నారు. మండల కేంద్రమైన చిల్లకూరు జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో భాగంగా చిల్లకూరు సచివాలయం-2లోని క్రీడాకారులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది క్రీడాకారులు తమలోని సత్తాను చాటుకునేందుకు అవకాశాలు లేకుండా ఉన్నారని, అలాంటి వారికి ప్రాధాన్యత ఇచ్చేలా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం మండల కన్వీనర్ వీ మనోజ్‌రెడ్డి, నాయకులు కే అశోక్, వై అనుదీప్, తదితరులు పాల్గొన్నారు.


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు శీనయ్య

బాలకృష్ణారెడ్డి లేనిలోటు తీరుస్తాం

రాపూరు: దివంగత ఎంపీపీ చెన్ను బాలకృష్ణారెడ్డి లేని లోటు తీరుస్తామని వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిశీలకుడు మెట్టుకూరు ధనంజయరెడ్డి అన్నారు. రాపూరు మండలం తానంచర్లలోని చెన్ను గార్డెన్స్‌లో మంగళవారం ఎంసీ ఫౌండేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంసీ ఫౌండేషన్‌లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, వాటిని త్వరలో ప్రకటిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఉపాధ్యక్షురాలు ప్రసన్న, ఎంపీపీ ప్రసన్న, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు చెన్ను భాస్కర్‌రెడ్డి, పెంచలకోన మాజీ చైర్మన్ చెన్నుతిరుపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటస్వామి, మండల కోఆప్షన్ సభ్యుడు సయీద్, నాయకులు వెంకటరమణారెడ్డి, మధురెడ్డి, తిరుపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు పెంచలరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, మోహన్ పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మెట్టుకూరు ధనంజయరెడ్డి

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

సూళ్లూరుపేట రూరల్: రైతులు తాము సాగు చేసిన పంటలకు ఈ-క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని, దీనిపై వారికి అవగాహన కల్పించే బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందని ఏడీఏ అనిత తెలిపారు. సూళ్లూరుపేట వ్యవసాయ సబ్ డివిజన్ కార్యాలయంలో తడ, దొరవారిసత్రం, సూళ్లూరుపేట వ్యవసాయ అధికారులు, వీఏఏలకు ఈ-క్రాప్ నమోదుపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి, వేరుశనగ, మిరప, మినుములు, కూరగాయలు సాగు చేసిన రైతులు ఈ నెల చివరిలోపు ఈ-క్రాప్ నమోదు జాబితాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. రైతులు ఈ-క్రాప్ నమోదు చేసుకుంటే ఉచిత పంటల బీమా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కవిత తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వ్యవసాయ ఏడీఏ అనిత

పోలింగ్ కేంద్రాల తనిఖీ

గూడూరురూరల్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలోని రామలింగాపురం, విందూరు, వేములపాళెం పోలింగ్ కేంద్రాలను రూరల్ ఎస్ఐ మనోజ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యంతోపాటు పోలింగ్ కేంద్రం చుట్టూ ప్రహరీగోడ ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలింగ్ కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. పోలింగ్ కేంద్రాలు మంచి వాతావరణం కల్పించాలన్నారు. కల్లోలిత ప్రాంతాలు, ఘర్షణలు జరిగే ప్రదేశానికి దూరంగా ఉండేలా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పోలీస్ పికెట్‌తోపాటు ముందస్తు చర్యలు చేపడతామని తెలిపారు.


రామలింగాపురంలో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న రూరల్ ఎస్ఐ మనోజ్‌కుమార్

క్రీడాకారుల ఎంపికకు చక్కటి వేదిక

ఓజిలి: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసేందుకు ఆడుదాం..ఆంధ్ర పోటీలు చక్కటి అవకాశమని వైఎస్సార్‌సీపీ నాయకుడు పీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాచవరం సచివాలయంలో ఆడుదాం ..ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీఓ రజనీకాంత్‌తో కలసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఖోఖో, వాలీబాల్, క్రికెట్, కబడ్డీ తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని యువతను ప్రోత్సహించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు. పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. పంచాయతీ కార్యదర్శులు పెద్ద మస్తానయ్య, రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.


క్రీడలు ప్రారంభిస్తున్న మధుసూదన్‌రెడ్డి

వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నూతన సారథులు


ఎం రవికుమార్ యాదవ్, పీ దయాకర్‌రెడ్డి, పీ జగన్‌మోహన్‌రెడ్డి, ఢిల్లీబాబు, కే శ్రీనివాసులురెడ్డి, వీ కార్తీక్‌రెడ్డి, ఎం వెంకటకృష్ణారెడ్డి

సైదాపురం(వెంకటగిరి): వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురం, రాపూరు, కలువాయి, డక్కిలి, బాలాయపల్లె, వెంకటగిరి టౌన్, వెంకటగిరి రూరల్ మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నూతన కార్యవర్గ సభ్యులను కేంద్రం కార్యాలయం అధికారికంగా ప్రకటించింది.

సైదాపురం మండల అధ్యక్షుడిగా ఎం రవికుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఏ రాజశేఖర్‌నాయుడు, కే పెంచలనరసింహులు, ప్రధాన కార్యదర్శులుగా కే శివారెడ్డి, కే రాజశేఖర్‌రెడ్డి, కే రాధాకృష్ణారెడ్డి, కోశాధికారిగా కే మస్తాన్, కార్యదర్శులుగా ఎం సుధాకర్, టీ నాగరాజు, ఎం వెంకటరమణయ్య, టీ గంగాధర్‌రెడ్డి, కే మనోహర్, కార్యవర్గ సభ్యులుగా ఎస్ ప్రసాద్‌రాజు, డీ శ్రీనివాసురాజు, ఎం వెంకటేశ్వర్లు, ఎం మధు, ఆర్ రామచంద్రరాజు, పీ ఏడుకొండలు, ఎం వీరాస్వామి, పీ హరిబాబు, ఎస్ చంద్రశేఖర్, ఎం నారాయణరెడ్డి, వై వెంకటయ్య ఎంపిక చేస్తూ కేంద్ర కార్యాలయం నుంచి నియామక పత్రాలు జారీ అయ్యాయి.

రాపూరు.. మండల అధ్యక్షుడిగా పీ దయాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా వీ తిరుపాల్, ఈ సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శులుగా జీ కొండయ్య, ఎం రమేష్, యు అంకిరెడ్డి, కోశాధికారిగా టీ రాఘవరెడ్డి, కార్యదర్శులుగా డీ భవానీ, షేక్ ఖాదర్‌మస్తాన్, పఠాన్ చాన్‌బాషా, కే కన్నయ్య, ఎం రత్నయ్య, కార్యవర్గ సభ్యులుగా ఏ వెంకటేశ్వర్లు, డీవీ రమణయ్య, బీ పోతయ్య, కే శ్రీనివాసులు, పీ సునీత, వై ప్రసాద్‌రెడ్డి, పీ వెంకటరత్నం, నాగరాజు, జీ మహేష్, వెంకటేశ్వర్లునాయుడు, పీ లక్ష్మయ్య, ఎస్ గణేష్‌రెడ్డి, ఎస్ కోటేశ్వరరెడ్డి, పీ రవీంద్ర, ఎస్ జయరామయ్య ఎంపిక అయ్యారు.

డక్కిలి.. మండల అధ్యక్షుడిగా పీ జగన్‌మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా డీ పోలయ్య, కే బాలకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శులుగా జీ శీనయ్య, కే మునిప్రసాద్, ఆర్ కార్తీక్, కోశాధికారిగా ఎం పెంచలయ్య, కార్యదర్శులుగా సయ్యద్‌బాషా, కే చిన్న వెంకటసుబ్బయ్య, శ్రీరాం వెంకటేష్, ఓ జయరామయ్య, వీ మణి, కార్యవర్గ సభ్యులుగా రవీంద్ర, వీ శ్రీనివాసులు, పీ పోలయ్య, ఎం వెంకటేష్‌రెడ్డి, కే నారాయణ, ఎస్ భక్తవత్సలం, ఈ వెంకటేశ్వర్లు, ఆర్ వెంకటరమణయ్య, జీ బాలాజీ, ఎస్ శంకరయ్య, డీ చెంచుబాబు, ఏ కుమార్, ఎం పాపిరెడ్డి, వీ రమణయ్య ఎంపికయ్యారు.

వెంకటగిరి టౌన్.. మండల అధ్యక్షుడిగా జీ ఢిల్లీ బాబు, ఉపాధ్యక్షులుగా పీరాజగోపాల్, కే రమేష్, ప్రధాన కార్యదర్శులుగా ఎస్ రవి, హనుమంతు, ఎల్ వాసు, కోశాధికారిగా ఎస్వీ హరీష్, కార్యదర్శులుగా ఎం సురేంద్ర, జే కామాక్షి, ఆబుబకర్, పీ ప్రసాద్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా నాగరాజు, సీ లక్ష్మీ నారాయణ, కోటయ్య, జీ రాజేశ్వరరావు, టీ చెంచుమల్లికార్జున, ఎస్ హరి, సభాపతి, కే శ్రీనివాసులురెడ్డి, ఎస్ వెంకటాద్రి, జీ సోమశేఖర్, చిరంజీవి, కే శివప్రసాద్, సీ సుబ్బరాయులు, జీ దేవ బాబు, కే వెంకటసుబ్బయ్య, మస్తాన్ ఎంపికయ్యారు.

వెంకటగిరి రూరల్.. మండల అధ్యక్షుడిగా కే శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యక్షులుగా జీ రాజేశ్వర్‌రెడ్డి, సీ పుల్లయ్య, ప్రధాన కార్యదర్శులుగా బీ వేణురెడ్డి, ఏ నాగరాజు, ఆర్ జనార్దన్, కోశాధికారిగా టీ రవీంద్రనాథ్‌రెడ్డి, కార్యదర్శులుగా కే రాజా, కే శేఖర్‌రెడ్డి, కే రమణయ్య, వై లక్ష్మీనారాయణ, జీ కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా ఎం వీరయ్య, పీ నరసింహులు, జీ నరేష్, బీ వెంకటస్వామిరెడ్డి, కే రమణారెడ్డి, ఎం మోహన్‌రావు, టీ శ్రీనివాసులురెడ్డి, జీ చెంచయ్య, పీ మాధవరెడ్డి, ఎస్ వెంకటేశ్వర్లు, కే నారాయణరెడ్డి, సీ వెంకటస్వామిరెడ్డి, వీ గిరిబాబు, బీ గురవయ్య, బీ వెంకటకృష్ణారెడ్డి ఎంపికయ్యారు.

బాలాయపల్లె.. మండల అధ్యక్షుడిగా వీ కార్తీక్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా జీ రామ్మూర్తి, సీహెచ్ దశరథరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా కే మునేష్‌నాయుడు, బీ మునికుమార్, కే శ్రీహరిరెడ్డి, కోశాధికారిగా కే రాజారెడ్డి, కార్యదర్శులుగా కే శ్రీరాములు, వీ చంద్రయ్య, ఎస్ వెంకటనరసయ్య, కే నరేష్, డీ నవకోటి, కార్యవర్గ సభ్యులుగా ఎస్ పెంచలయ్య, పీ జయచంద్ర, ఎం వెంకటకృష్ణయ్య, ఎస్ మధు, యు దశయ్య, బీ సిద్దయ్య, పీ రమణయ్య, సీహెచ్ చిరంజీవి, సీహెచ్ సుబ్బారావు, కే జయకర్ ఎంపికయ్యారు.

కలువాయి..

మండల అధ్యక్షుడిగా ఎం వెంకటకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా యూ సుబ్బారావు. పీ నారయ్య, ప్రధాన కార్యదర్శులుగా డీ శ్రీనివాసులు, కే పెంచలయ్య, షేక్ మస్తాన్, కోశాధికారిగా జి రమణయ్య, కార్యదర్శులుగా కే నాగయ్య, ఏ పెంచలయ్య, సీ చిన్న వెంకట్‌రెడ్డి, ఎం వెంకటరత్నం, ఆర్ రత్నారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎం శ్రీనివాసరావు, ఎం అంజనేయులు, ఎల్ ఓబులమ్మ, ఏ దొరసానమ్మ, ఎస్ రవి, డీ శారద, డీ సంజీవమ్మ, డీ నాగిరెడ్డి, ఎం పెంచలయ్య, ఎం రమేష్, ఎస్ వెంకటేశ్వర్లు, కే మనోహర్‌రెడ్డి, పీ శ్రీనివాసులు, పీ సుబ్బరాయుడు ఎంపికయ్యారు.